తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

24 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 50

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna







## 48.21 లక్షల కోట్లు

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు..

- కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పలు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు



తరంగాలు న్యూఢిల్లీ,

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. -మిగతా 2 లో



## నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే

- కేవలం 155మంది మాత్రమే లబ్ధి పొందారు
- మళ్లీ పరీక్ష నిర్వహించడం కుదరదు
- దీనిపై సిబిఐ విచారణ సాగుతోంది
- సుప్రీం చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమేనని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. నీట్ అంశంపై విచారణ ముగియడంతో సీజేఐ ధర్మాసనం మంగళవారం తీర్పు -మిగతా 2 లో

## కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

- ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ
- బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగరు ఎమ్మెల్యేల డుమ్మా
- మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు

తరంగాలు హైదరాబాద్

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి



-మిగతా 2 లో



బడ్జెట్ ప్రతిపాదనలపై

## కాంగ్రెస్ పెదవి విరుపు

- కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు
- మిత్రపక్షాలను సంతోష పెట్టే యత్నాలు
- కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టబోయారు
- కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే తదితరుల విమర్శలు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి -మిగతా 2 లో

## త్వరలోనే సెమీ డే రెసిడెన్షియల్స్

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

2 లో

## బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

- తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా
- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు






హైదరాబాద్, కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలిసి -మిగతా 2 లో

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం




- ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా
- స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన -మిగతా 2 లో

## ఎపికి బడ్జెట్‌లో వరాల జల్లు

- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు
- పోలవరం పూర్తికి బడ్జెట్‌లో హామీ



తరంగాలు-న్యూఢిల్లీ,

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి వరాల జల్లు కురిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. అలాగే, హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక -మిగతా 2 లో

# 48.21 లక్షల కోట్లు

(మొదటి తరువాయి)

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే
ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆందప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్ససెరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బజెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు
దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు.

# బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పెదవి విరుపు

(మొదటి తరువాయి)

కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగిచేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోని చదివినందుకు నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలను సెటైరికల్ కామెంట్ చేశారు. అప్రెంటిస్‌షిప్ పథకాన్ని కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 11వ పేజీ నుంచి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కాపీ కొట్టిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, పి.చిదంబరం అన్నారు. తమ మేనిఫెస్టో నుంచి నిర్మలా సీతారామన్ 'అప్రంటీస్ స్కీమ్'ను కాపీ కొట్టారని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. నిర్మలా సీతారామన్ 'ఇంటెర్న్‌షిప్ స్కీమ్'ను ప్రకటించారు. ఈ స్కీమ్ కింద ఫార్మల్ సెక్టార్‌లో ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు ఒక నెల వేతనం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణలో ఉన్న వారు 500 టాప్-కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టే-2024ను ఆర్థిక మంత్రి చదివారని, అందుకు ఆమెను అభినందిస్తున్నానని పి.చిదంబరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 30వ పేజీలో పేర్కొన్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఇఒఎ)ను నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో చేర్చడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజ్-11లో చెప్పిన 'ఎంప్రటీస్ స్కీమ్'ను కూడా ఆర్థిక మంత్రి బ్జడెట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. కాంగ్రెస్ మరికొన్ని ఐడియాలను కూడా బ్జడె?ట్‌లో చేర్చారని ఆయన తెలిపారు. అయితే బ్జడెట్‌లో 'ఏంజెల్ టాక్స్'ను నిర్మలా సీతారామన్ రద్దు చేయడాన్ని ఆయన అభినందించారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

(మొదటి తరువాయి)

విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్‌ఆర్‌ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు. బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ నిజమే

(మొదటి తరువాయి)

వెలువరించింది. నీట్ మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్‌ను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.ఝార్ఖండ్‌లోని హజారీబాగ్, బిహార్‌లోని పట్నాలోని కేంద్రాల్లో నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకైందన్న మాట వాస్తవం. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం దాదాపు 155 మంది విద్యార్థులు లీక్ వల్ల లబ్దిపొందినట్లు తెలుస్తోంది. ఈ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలి. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. వ్యవస్థ మొత్తం నిర్వీర్యమైందని నిర్ధారణకు రావడం ప్రస్తుత దశలో కష్టం. మళ్లీ పరీక్ష పెడితే 24 లక్షల మంది ఇబ్బంది పడతారు. వారిలో అనేకమంది వందల కి.మీల దూరం ప్రయాణం చేసి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి.

# కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

(మొదటి తరువాయి)

ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్‌ఎస్ తరపున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్‌ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్‌ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.

# ఎపికి బడ్జెట్‌లో వరాల జల్లు

(మొదటి తరువాయి)

నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఏపీ విభజన చట్టానికి కట్టుబడి ఉన్నాం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తాం. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం.' అని విత్త మంత్రి పేర్కొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి తరువాయి)

నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్ దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి.

# త్వరలోనే సెమీ డే రెసిడెన్షియల్స్

## -డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వివరించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ. 100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు. రుణమాఫీపై ప్రతిపక్షాలు హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడొద్దని హితవు పలికారు.

# ప్రభుత్వం గౌడ గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయించాలి







**-బోలగాని జయరాములు కేజికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 50 లక్షల గౌడ గీత కార్మిక కుటుంబాల అభివృద్ధికి సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. తేదీ: 23.07.2024 మంగళవారం రోజున ఆత్మకూర్ (ఎం) పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం ఆఫీసులో మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్నారని వారి అభివృద్ధి కోసం. సంక్షేమానికి ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాలు కల్లుగీత గౌడ కుటుంబాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మాటల వరకే వారి ప్రకటనలను పరిమిత మవుతున్నాయని నిర్దిష్టంగా ప్రణాళిక బద్ధంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్త లేవని విమర్శించారు. ప్రభుత్వాలను మార్చిన చరిత్ర గౌడ కల్లుగీత కార్మికులకు ఉన్నదని గత ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందున గీత కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వచ్చిందని ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే వాటిని అమలు చేయాలని.ప్రతి గీతా కార్మికుడికి మోటార్ బైక్ లు ఇవ్వాలని. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలకు గురవుతున్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షలు రూపాయలకు పెంచాలని. నందనంలో నీర ఉత్పత్తి కేంద్రానికి నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి ప్రారంభించాలని. గౌడ గీత కార్మికుల కుటుంబాల యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రతి వ్యక్తికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం అందించాలని గీతా వృత్తిలో హైబ్రిడ్ తాటి ఈత చెట్లను ప్రభుత్వం అన్ని గ్రామాలలో సొసైటీలకు కేటాయించి నాటేలా చర్యలు తీసుకోవాలని. జిల్లాలో ఉన్న పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలని. గీత కార్మికులందరికీ సేఫ్టీమోకులు అందించాలని కోరారు. ఇట్టి సమావేశంలో స్థానిక మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ ని కల్లు గీత కార్మిక సంఘం ఆత్మకూరు(ఎం) మండల కమిటీ పక్షాన సత్కారం సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం గౌడ్ మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ మండల కోశాధికారి పంజాల నరసయ్య గౌడ్ మండల నాయకులు నాతి రాజు గౌడ్ పంజాల సత్తయ్య గౌడ్ కూరెళ్ళ సుభాష్ గౌడ్ కోల రాములు గౌడ్ ముద్దసాని శంకరయ్య గౌడ్ ముద్దసాని అంజయ్య గౌడ్ దంతూరి యాదగిరి గౌడ్ దంతూరి ఎల్లయ్య గౌడ్ పంజాల స్వామి గౌడ్ బస్వం వీరస్వామి గౌడ్ దంతూరి యాదగిరి గౌడ్ దంతూరి ఎల్లయ్య గౌడ్ లగ్గాని లక్ష్మీనారాయణ గౌడ్ చెరుకు మల్లేశం గౌడ్ మోగులగాని అంజయ్య గౌడ్ సుధాగాని మల్లేశం గౌడ్ బత్తిని నరేష్ గౌడ్ నూనె ముంతల బిక్షపతి గౌడ్ కైరం నరసింహ గౌడ్ రాగటీస్వామి రంగస్వామి గౌడ్ బుడిగ వెంకన్న గౌడ్ పలుసం రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తరంగాలు ప్రతినిధి/నర్సంపేట :** నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన గీత కార్మికుని కుటుంబానికి బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయం చెక్ ను మంగళవారం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మర్ద సాంబయ్య గౌడ్ ఇటీవల రోజు వారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి మరణించడం జరిగింది. తాడి కార్పొరేషన్ నుండి దహన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా 25వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్ ను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల చేతుల మీదుగా మర్ద సాంబయ్య గౌడ్ సతీమణి సుశీల కు అందజేశారు. ప్రమాదవషాత్తు చనిపోయిన సాంబయ్య గౌడ్ విషయం పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన బీసీ కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేషం ఐఏఎస్, తాడి కార్పొరేషన్ ఎం డి. ఉదయ్ ప్రకాష్, ఎక్సయిజ్ శాఖమాత్యులు జూపూడి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ లకు సాంబయ్య గౌడ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, నర్సంపేట, చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, కార్యదర్శి కొండి రాము గౌడ్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్,గోడిశాల శ్రీనివాస్ గౌడ్,మర్ద సతీష్ గౌడ్, దీకొండ వెంకట్ గౌడ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి వారి పాదాల వద్ద భువనగిరి ఎంపీ జన్మదిన వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాదాల వద్ద పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యనాయకులు కానుగు బాలరాజు, మాజి ఎంపీపీ శ్రీశైలం, గుండ్లపల్లి భరత్ గౌడ్, హెమేందర్ గౌడ్, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పన్నీర్ భరత్, పల్లెపాటి మహేశ్, గుండు నరసింహ,పల్లెపాటి శ్రీను,సుడుగు జీవన్ రెడ్డి, గుండ్లపల్లి నరసింహ, బాల్ రెడ్డి,బరిగే రాం చందర్, ఆకుల గణేష్,కాటబతిని ఆంజనేయులు, సయ్యద్ సలీం, సాంబేస్,కూరగాయల కృష్ణ, మొలుగు నరసింహ,పల్లపు బాలయ్య ,అరె మధు లు పాల్గొన్నారు.

# న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు.పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడవుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ గోపి,ఎస్.ఐ లు విఠల్,లచ్చయ్య, తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. పాల్గొన్నారు.

## ఏసీపీని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా నాయకులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ళ మధుసూదన్ రెడ్డిని మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా, బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, దయ్యాల కుమారస్వామి, రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినారు.

## కేటీఆర్ గొంగిడి సునీత లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ** ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోటికి వచ్చినట్టు మాజీ మంత్రి కేటీర్ పై అనుచిత వాక్యలు చేయడం సరికాదు, మరియు ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పైన తప్పుడు మాటలు ఆరోపణలు చేస్తే సహించబొమని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల బీఆర్ఎస్వీ కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ అన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### –ఆత్మకూరు(ఎం) ఎస్ఐ ఎస్ కృష్ణయ్య




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు(ఎం) ఎస్ఐ ఎస్ కృష్ణయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కొరటికల్ గ్రామంలో మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ ఎస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో సైబర్‌నేరాలు, మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. సైబర్‌నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రావ్యాలకు దూరంగా వుండాలన్నారు. అలాగే సోషల్ మీడియా ప్రభావం చదువులకు అడ్డంకిగా మారిందని వీటికి దూరంగా వుండాలన్నారు. బాల్య వివాహాలు,మూఢనమ్మకాలు నేరమని తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు.ద్వీచక్ర వాహనదారుడు హెల్మెంట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాసల్గొన్నారు.

## ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించాలి

### –వీధి కుక్కలు స్వైర విహారం
### –యర్రా శ్రీకాంత్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నగరంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని,కుక్కలు బెడద విపరీతంగా పెరిగింది,రోడ్ల పై విపరీతంగా తిరుగుతూ పాదా చారులను. సైకిల్ మోటార్ సైకిల్ పై వెళ్లే వారిని వెంబడించి గాయపరుస్తున్నాయి. చిన్నపిల్లలపై స్కూల్ కి వెళ్లే పిల్లలపై దాడి చేసే కరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించాలని ఖమ్మం నగరంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని గుంటలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే వీటి మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకోలు నీరజ కు విజ్ఞప్తిచేశారు.ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఖమ్మం నగర



సమస్యలపై మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ గుంటలుగా ఏర్పడ్డాయని వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని వెంటనే మరమ్మతు చేయాలని మరోవైపు కుక్కలు బెడద పందుల బెడద తీవ్రంగా ఉందని కుక్కలు నగరంలోని అన్ని ప్రమాదకరంగా మారాయని పిల్లలు ప్రజలపై దాడి చేస్తున్నాయని దీని కారణంగా అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కుక్కలను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలి పెట్టాలని యుద్ధ ప్రాతిపదికపై ఈ చర్యలు చేపట్టాలని కుక్కలు పట్టే వారిని గెలిపించాలని కోరారు ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుద్ధ్యాన్ని పరిరక్షించాలని వర్షాకాలం కారణంగా దోమ కాటుతో విష జ్వరాలు డెంగు మలేరియా వచ్చే ప్రమాదం ప్రమోదం ఉన్నదని దోమల నిర్వహణకు చేతులు చేపట్టాలని డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.మేమో రాండంఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు వై .విక్రం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు. ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల నాయకులు ఎస్ కే వి ఏ మీరా టూ టౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్ 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు ఐదు వేల పెన్షన్ ఇవ్వాలి

### –చౌగానీ సీతారాములు జిల్లా ప్రధాన కార్యదర్శి

**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**


కల్లగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలోఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్మికులకు 50 ఏళ్లు నిండిన ప్రతి కల్లుగీత కార్మికుడికి ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం ద్వారా ఐదు వేల రూపాయలు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య అధ్యక్షతన మిర్యాలగూడలోని యూటీఎఫ్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడవ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని వాటితో పాటు కల్లుగీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు




చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులతో భూములకు ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారని, రోజు రోజుకు వనాలు తరిగిపోతున్నాయన్నారు. లిక్కర్ బెల్టు షాపుల వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని చెప్పారు. 1991 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సంస్థ ఏర్పాటు అయిందన్నారు. గీత కార్మికులకు రుణాలు ఇవ్వడం మేరా తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం దీని ద్వారా గీతా కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యమన్నారు. కానీ సరైన బడ్జెట్ లేనందున ఆ లక్ష్యం నెరవేరడం లేదని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో ఆధునీకరణ చేయాలన్నారు. వృత్తిలో ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదానికి గురై చనిపోయిన కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజులు లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు నిబంధన ఎత్తివేయాలని, బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలన్నారు. కల్లులోని పోషకాలను ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి జాజుల అంజయ్య మండల నాయకులు లింగయ్య, బోడ వెంకన్న, పురుషోత్తం, నరహరి, లక్ష్మయ్య, మదర్, లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**



ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీనర్గాల నాయకుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నని విమర్శించే స్థాయి కానీ హక్కు కానీ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గోంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేదు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మరియు పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మరియు ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు అన్న అంటే నేనున్నానంటు అను నిత్యం నిరుపేద ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సేవే లక్ష్యంగా అభివృద్దే ధ్యేయంగా నాయకుడిగా కాకుండా ఒక ప్రజా సేవకుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమికను పోషిస్తున్న మా బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నని విమర్శించే హక్కు గాని ఆ స్థాయి గాని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేదని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సుంకరి విక్రమ్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న నాయకత్వంలో 6 గ్యారెంటీలను అమలు చేసుకుంటూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన్న హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసిఆర్, కేటిఆర్ లు రాష్ట్ర అభివృద్ధిని గాలి కోదిలి లక్షల కోట్ల రూపాయలు సంపాదించారని మొన్న జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు దాచు కోవడం దోచు కోవడమే తప్ప ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరియు ఆలేరు నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నలపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## రుణమాఫీ, రెన్యూవల్ ప్రక్రియలను పరిశీలించిన కలెక్టర్







–యాదగిరిగుట్ట లోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎపిజీవీబీ బ్యాంకులను ఆకస్మిక సందర్శన –కలెక్టర్ హనుమంత్ కే జెడంగే

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే బ్యాంకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎపిజీవీబీ బ్యాంకులను ఆయన ఆకస్మికంగా సందర్శించి రైతు రుణ మాఫీ, రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. రుణమాఫీ అయిన రైతులు తిరిగి రెన్యువల్ చేయించుకున్నారా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి పంటల సాగు కోసం రుణాలు మంజూరు చేయించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామసభల ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన రుణమాఫీ కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. వారు తీసుకున్న ఋణం, మాఫీ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి రుణాలు అందించడం ద్వారా రైతాంగానికి చాలా మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అధికారులు ఉన్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రదానం

### –టీజేయూ మహిళ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**



యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పిన మాట ప్రకారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని సుమంత్ కంటి హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో జిల్లాలోని అన్ని మండలాల నుంచి టీ జే యూ ప్రతినిధులు విచ్చేసి కంటి వైద్య నిపుణుల పర్యవేక్షణలో కండ్లను టెస్టింగ్ చేపించుకుని మందులు , అద్దాలు తీసుకుని ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా టీ జే యూ కుటుంబ సభ్యులకు , టీ జే యూ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు కి , జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబాకి ధన్యవాదాలు తెలిపారు .

## మోటకొండూరు మండల కేంద్రము లోఘనంగా ఎంపీ చామలా కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
మోటాకొండూర్ మండల కేంద్రంలో ఘనంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు పెద్దలు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్న జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ పాల్గొని కార్యకర్తలు నాయకులు ఘనంగా ఎంపీ జన్మదినోత్సవం కేకును కట్ చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరాబోయిన మల్కయ్య,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంతుల ఎల్లారెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు భువనగిరి ఎల్లయ్య, యూత్ జిల్లా నాయకులు జంపాలా నాగ చందర్ , కాంబోజు నాగరాజు , భూమండ్ల బంగారి , ఎన్ఎస్యూఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, సినియర్ నాయకులుబీరకాయల యదగిరి,గాజుల వెంకటేష్ గౌడ్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంబోజు పరశురాములు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బల్ద రాజు , వంగ శివ కుమార్ , కొత్తపేట మహేష్ , కొరటికంటి మహేష్ , మేడికుంటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దశరథ రెడ్డి,సీసా రాములు , భూమండ శ్రీశైలం కట్కూరి రఘు , రేగు ఇస్తారి కాంబొజు రమేష్ ,గడ్డం మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేసిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నర్సంపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డులలో తిరుగుతూ పరిస్థితులను, పరిశీలించి, గైనిక్ వార్డులో జరిగిన ప్రసావాలా వివరాలను తెలుసుకొని సాధారణ ప్రసావాలు జరిగేలా కృషి చేయాలని డాక్టర్లను కోరారు. డయాలసిస్ విభాగంలో ప్రతిరోజు రోజు రోగులకు చేస్తున్న సేవల రికార్డులను పరిశీలించారు.ప్రతి రోజు రోజు రోగులకు అందిస్తున్న సేవలను నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు సూచించారు.నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో డయాలసిస్ విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఆసుపత్రి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఆసుపత్రి సూపరిం టెండెంట్ గోపాల్ ను ఆదేశించారు. దవాఖాన నిర్వహ ణకు సంబంధించిన రికార్డులు ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఫార్మసీని సందర్శించి మందుల స్టాక్ వివరాల రికార్డ్స్, ఈ ఔషధి మందుల పంపిణీ పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ గోపాల్ , కళాశాల ప్రిన్సిపల్ కిషన్ నాయక్, విభాగాల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల దళిత డిక్లరేషన్ పై బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత ఇవ్వండి





**-ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక ప్రగతి నిధి సమగ్రంగా అమలు చేయాలి**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
చేవెళ్ల దళిత డిక్లరేషన్ పై బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక ప్రగతి నిధి సమగ్రంగా అమలు చేయాలని ప్రజా పర్యవేక్షణ కమిటీ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన చేవెళ్ల దళిత డిక్లరేషన్ ప్రకారం ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లను పెంచాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేస్తామని అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణానికి అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 6లక్షల రూపాయలు విడుదల చేయాలని, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించాలని, అన్ని కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రయివేటు కంపెనీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చించి దళిత, గిరిజనుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుతాడి సురేష్, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, దళిత సంఘాల నాయకులు అందే సాయి, వద్దిగల దాసు , కొండలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపనలు చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ. 15.00 లక్షల అంచనా వ్యయంతో 3 సైడ్ కాల్వల నిర్మాణ, బోదులబండ గ్రామంలో భైరవునిపల్లి క్రాస్ రోడ్ నుండి పైనంపల్లి, బోదులబండ మీదుగా కోయగూడెం వరకు రూ. 790.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల అభివృద్ధి, రూ. 10.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రహారీ గోడ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పనులను చేపట్టి, అగ్రిమెంట్ ప్రకారం సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతాప్రమాణాలతో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు రోజువారి పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. రహదారి పనుల్లో గృహాలు ఉన్న చోట డ్రైన్ల పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నేలకొండపల్లి తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవించేటట్లు ప్రోత్సహించాలి





**-ఇంటింటి సర్వే చేసి జరగస్తులను ముందుగానే గుర్తించాలి.**
**-వ్యాధులను నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలి.**
**-జిల్లాలో విస్తృతంగా పర్యటించిన"జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**

**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో:**
గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమం తప్పకుండా అందించడం తో పాటు ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దవఖానలోనే ప్రసవించే విధంగా ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దుగ్గొండి,నల్లబెల్లి, కేశవాపూర్,ఆరోగ్య ఉప కేంద్రాలు చాపల బండ, తొగర్రాయి లలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నది కాబట్టి ఇంటింటి సర్వే చేసి జరగస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారితే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు.ఎవరైనా సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారి పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు,సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**-తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**



ఖమ్మం తిరుమలాయపాలెం :మంగళవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తిరుమలాయపాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా, వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు.తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల,పరిసరాల పరిశుభ్రతను పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ప్రైవేట్ టీచర్స్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**-ప్రయివేటు టీచర్స్ కు అండ గా టిపిటిఎఫ్**
**-సభ్యత్వ నమోదు కు ప్రైవేట్ టీచర్స్ సహకరించాలి**
**-టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రామారావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు టీచర్స్ లో ఐక్యత తీసుకురావాలనే ఉద్దేశంతోనే ప్రైవేట్ టీచర్సకు ఈ సంవత్సరం ప్రారంభం నుండే సభ్యత్వం ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు కొర కొప్పు రామారావు అన్నారు.మంగళవారం ఖమ్మం పట్టణంలో గుట్టల బజార్ లో ఉన్న శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు కొరకొప్పు.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ,ప్రైవేటు టీచర్స్ కు వ్యక్తిగత ప్రయోజనాలను అందించాలని, టీచర్స్ ఉండగా నిలబడాలనే ఉద్దేశంతోనే సభ్యత్వ నమోదు కార్యక్రమ0 ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రైవేట్ టీచర్స్ కు టిపిటిఎఫ్ అండగా ఉంటుందని, టీచర్స్ సభ్యత్వం తీసుకొని సంఘాన్ని కి తోడ్పడాలని అన్నారు.టీచర్స్ కు పిఎఫ్, ఈ ఏస్ ఐ, సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించాలని ప్రభుత్వ సెలవు దినాల్లో స్కూల్స్ నడపకూడదని, సెలవు దినాల్లో ప్రైవేట్ టీచర్స్ తప్పకుండా సెలవు ఇవ్వాలని యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు సంతోష్,రమణ,సరిత,రమేష్,జబ్బార్ వినోద్ బాబు,సుధాకర్, సుజాత చౌహన్, అగర్వాల్,తదితర మహిళ ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

# కొత్త న్యాయ చట్టాల్లో సవరణ చేయాలి

**-బిఆర్ఎస్ డిప్యూటీ లీడర్ వద్దిరాజుకు ఖమ్మం బార్ అసోసియేషన్ వినతి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కొత్త న్యాయ చట్టాల సవరణతో పాటు, సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తదితర అంశాలపై రాజ్యసభలో బీఆర్ఎస్ తరపున మాట్లాడాలని కోరుతూ ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఢిల్లీలో ఆ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ను కోరారు. ఈ మేరకు తాళ్లూరి దిలీప్ చౌదరి ఆధ్వర్యంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, సంక్రాంతి రాజశేఖర్ తదితరులు సోమవారం ఢిల్లీలో పలువురు ఎంపీలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కు బీఆర్ఎస్ పార్టీ పక్షాన లేఖ రాయడంతో పాటు.. సభలో ప్రస్తావన కూడా తెస్తానని హామీ ఇచ్చారు. సెంట్రల్ నోటరీస్ లను కాల్ ఫర్ చేయాలని న్యాయవాదులు ఎంతో కాలంగా పోరాడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు. కొత్త న్యాయ చట్టాలపై కూడా సమీక్ష జరపాలని విజ్ఞప్తులు వస్తున్న విషయాన్ని, అడ్వకేట్ ప్రొడక్షన్ బిల్ మీద కూడా మాట్లాడతామని రవిచంద్ర హామీ ఇచ్చారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దూడల అనిత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షురాలు దూడల అనిత, మహిళా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా

**-తెలంగాణా పై కేంద్రం వివక్ష ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**
**-ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి నిధులు తేలేకపోయారు**
**-తెలంగాణా కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపారని రాష్ట్రానికి పెద్దగా నిధులు కేటాయించపోవడం పై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి మోదీని నిధులు కేటాయించాలని అడిగినా మోడీ సర్కారు తెలంగాణాపై దయ చూపలేదన్నారు.తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్ లో రాష్ట్ర ప్రాజెక్ట్ లకు మొండి చేయి చూపిందని కేంద్రం తెలంగాణా పై వివక్ష చూపుతుందని రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లు ఉన్నా తెలంగాణాకు బడ్జెట్ కేటాయించకపోవడంపై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. తెలంగాణాపై బీజేపీ ఎంపీలకు ప్రేమ ఉంటే కేంద్రంతో కొట్లాడి తెలంగాణాకు నిధులు తేవాలని కోరారు. లేకపోతే రాజీనామా చేయాలన్నారు, మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ లో నిధులు మల్లింపుకుంటుంటే మన రాష్ట్ర బీజేపీ ఎంపీలు అసలు ఏమి పట్టించుకుంటున్నారు.తెలంగాణ కు అన్యాయం జరుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆరోపించారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు** జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ జిల్లా అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించే అనుమానస్పద ప్రాంతాలలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కు సూచించారు. .జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ, ప్రభుత్వేతర కళాశాలల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా బృందాలను ఏర్పాటు చేసి డ్రగ్స్ ఇతర వ్యసనాలకు లోనుకాకుండా చూడాలన్నారు.జిల్లాలో ఎలాంటి గంజాయి సాగు లేదని, పక్క జిల్లా లైన కొత్త గూడెం, డల్పేట, దుమ్ముగూడ, చర్ల, వెంకటాపురం ల నుండి దిగుమతి అవుతుందని, ఇటీవల కాలంలో 800 కిలోల గంజాయి పట్టి కాల్చి వేయడం జరిగిందని డిసిపి రవీందర్ వెల్లడించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పై అంశాలను దృష్టిలో పెట్టుకొని అనుమానస్పద ప్రాంతాలనుండి రోడ్డు మరియు రైలు మార్గాల ద్వారా దిగుమతి అయ్యే అవకాశాలు ఉన్నందున రైల్వే స్టేషన్, బస్టాండ్లలో నిఘా వేసి అప్రమత్తంగా ఉండాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.జిల్లాలో పంట సాగు చేసే రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా తగు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమానా కలిగినట్లయితే అలాంటి రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా దయాళ్ కి సూచించారు.జిల్లాలో అనుమానిత ప్రాంతాలైన ఉర్సు ,శివనగర్,రైల్వే, బస్టాండ్ , మరే ఇతర అనుమానస్పద ప్రాంతాలలో గంజాయి స్మగ్లింగ్ , గంజాయి వ్యసనానికి అలవాటు పడుతున్న యువతి యువకులు స్థితిగతులను పసిగట్టినట్టయితే ఈ టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. పిర్యాదు చేసినవారి సమాచారాన్ని గోప్యత ప్రమాణాలను పాటిస్తామని అన్నారు.జిల్లా ప్రజలు, అధికారులు ప్రతి ఒక్కరూ ఇట్టి విషయాన్ని గమనించి భావి భారత పౌరులను క్రమశిక్షణ మార్గంలో నడిపేందుకు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో ఏసీపీ నర్సంపేట కిరణ్ కుమార్ , ఎసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీ, ఫారెస్ట్ రేంజ్ అధికారి సదానందం, డ్రాగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ నిరంజన్ గౌడ్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఎందుకు

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్**



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రాంతం పై వివక్ష చూపించడం పట్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఆయన పత్రికలకు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మూసి రివర్ డెవలప్మెంట్ కొరకు నిధులు అడిగితే అవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఎక్కడ కూడా తెలంగాణ పదం ఉపయోగించకుండా వివక్షతకు దారి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకి లక్షల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తే మా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఏం పాపం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపటం ఆందోళన కలిగించే విషయమని మా ప్రభుత్వం ఎంతసేపు కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తో మేము స్నేహంగా ఉండాలని చూస్తున్న ఆయన మా తెలంగాణ రాష్ట్రాన్ని దూరం పెట్టడం మా రాష్ట్రాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నామని మా నిరసన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంతో సఖ్యతగా ఉండాలని చూసినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ షానూర్.

## గుంతలను పుడ్చించిన తొర్రూరు పోలీస్ అధికారులు



తరంగాలు /మహబూబాబాద్: వర్షాకాలం రాత్రిపూట రోడ్డు మీద ఉన్న గుంటలలో వర్షాలకు నీళ్లు ఉండి ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బంది పడకూడదని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీస్ ఆదేశానుసారం తొర్రూర్ సిఐ సంజీవ,ఎస్సై జగదీష్, సిబ్బంది సహాయంతో వరంగల్ టూ ఖమ్మం నేషనల్ హైవే ( 563) నుండి నాంచారముడూర్ గ్రామం నుండి మాటేడు గ్రామం వరకు ఏర్పడిన 16 గుంతలను పూడ్చివేయడం జరిగింది.

## భారత రైతాంగ పోరాటాల యోధుడు రాయల చంద్రశేఖర్

-భారత రైతాంగ పోరాటాల యోధుడు రాయల చంద్రశేఖర్
-మాస్ లైన్ కేంద్రనాయకులు, విప్లవ శిఖరం
-కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దాం
-సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు,వీరన్న,



తరంగాలు న్యూస్ నర్సింహులపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ కంట్రోల్ కనెక్షన్ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకుడు విప్లవ పోరాట యోధులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ కంట్రోల్ కనెక్షన్ చైర్మన్ విప్లవ పోరాట యోధుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజం పల్లి వీరన్నలు మాట్లాడుతూ.. కామ్రేడ్ చంద్రశేఖర్ అలుపెరుగని యోధుడిగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. పేద ప్రజల పక్షపాతిగా రైతాంగ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పార్టీ నిర్మాణం చేశారు. అందరితో కలివిడిగా కలుపుగోలుతనంగా ఉంటూ ఎల్లవేళలా తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చేవారు. తనకంటూ వ్యక్తిగత ఆస్తి లేదు. వారసత్వంగా సంక్రమించిన స్వల్పమైన ఆస్తి తప్ప, సామాన్య మధ్యతరగతి జీవితాన్ని అనుభవించారు. అందరితోనే కలివిడిగా కలుపుగోలుతనంగా ఉండే కామ్రేడ్ చంద్రశేఖర మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే ఆయనకు మనం ఇచ్చే సరైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలోబక్కయ్య, మల్లేష్ యాదవ్, రమేష్, మోహన్, కృష్ణమూర్తి, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.


## గీత కార్మికులకు - కాటమయ్య రక్షణ

-బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలి
-గౌడ సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షుడు గాడిపెల్లి రవీందర్ గౌడ్



తరంగాలు న్యూస్ నర్సింహులపేట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా కల్లుగీత కార్మికుల కోసం "కాటమయ్య రక్షణ కవచం" అనే పథకాన్ని మొదలుపెట్టిన సందర్భంగా నర్సింహులపేట గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్ ఇట్టి పథకం చాలా హర్షించదగ్గ విషయమని దాదాపు తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ఈ పథకం అట్టి కుటుంబాల రక్షణకు ఎంతో భరోసా కల్పిస్తుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి గౌడ కల్లుగీత కార్మికుల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తూ వెంటనే పథకాన్ని రాష్ట్రమంతటా అమలుపరచే విధంగా చూడాలని మరి అదే విధంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న మరో ముఖ్యమైన సమస్యకు పరిష్కారా మార్గంగా వారికి ద్విచక్ర వాహనాలు అందజేసి, అర్హులైన ప్రతి గీత కార్మికునికి పింఛన్లు వెంటనే మంజూరు చేసి గీతా కార్మికులను ఆదుకోవాలని త్వరలో జరగబోతున్న అసెంబ్లీ సమావేశాలలో వీటిపై చర్చించి బడ్జెట్లో అధిక మొత్తంలో గీత కార్మికుల సంక్షేమానికై ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిధులు కేటాయించే విధంగా కార్యచరణ రూపొందించాలని గౌడ సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి రవీందర్ గౌడ్ మంగళవారం తొర్రూర్ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ సీఐ కొత్త తిరుపతినీ కలిసి ప్రభుత్వానికి ఇట్టి విషయాలను తెలపాలని వినతి పత్రం రూపంలో అందజేయడం జరిగింది.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన రేఖ అనిల్



తరంగాలు న్యూస్ -నర్సింహులపేట నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన రేఖ అనిల్ యాదవ్ చాలా కాలంగా యువజన కాంగ్రెస్ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా యువజన కాంగ్రెస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు జరిగే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గం నుండి నాకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

-38 వేల రూపాయల నగదు, 02 ద్వి చక్ర వాహనాలు, 05 ఫోన్లు స్వాధీనం

తరంగాలు/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రం టౌన్ పోలీస్ పరిధిలో పెరక భవన్ ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వాసనియ సమాచారం మేరకు మహబూబాబాద్ టౌన్ ఎస్.ఐ విజయ్, సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న (1.టునగర్ ఈశ్వర్ తండ్రి పాపా, వయసు 40,మహబూబాబాద్ 2, మాలే లక్ష్మణ్, తండ్రి రాజేశ్వరారావు వయసు 54,మహబూబాబాద్ 3,గుండ్ల రాజశేఖర్ తండ్రి వీరాస్వామి, వయసు 41,మహబూబాబాద్. 4,బండారి శ్రీనివాస్ తండ్రి ముస్తయ్య, వయసు 55, ముకుందపురం, ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,5,ఎర్ర నాగేశ్వర్రావు, తండ్రి మల్లయ్య, వయసు 55, మహబూబాబాద్,6,ఓరుగంటి ధనుంజయ,తండ్రి నారాయణ, వయసు 45, ముస్తఫా నగర్, ఖమ్మం,7, ఎండీ.ఫరీద్, వయసు 47, మహబూబాబాద్)ఏడుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 38 వేల రూపాయల నగదు,02 బైక్ లు, 05 మొబైల్స్ స్వాధీనం చేసుకోడం జరిగిందని ఎస్.ఐ విజయ్ తెలిపారు. పేకాటలో పట్టుబడిన వారి వివరాలు. జిల్లాలో ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుడదని, ప్రోత్సహించారాదని, ఇలాంటి ఆక్టివిటీస్ చేసే వారి పై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేసారు.

## ఎరువుల పరీక్షల ప్రయోగశాల భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయండి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
-భవన నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు వరంగల్ లోని పైడిపల్లి లో కొనసాగుతున్న ఎరువుల పరీక్షల ప్రయోగశాల భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ లోని పైడిపల్లి రైతుల శిక్షణ ప్రాంగణంలో నిర్మిస్తున్న భవన పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయల వ్యయంతో రైతుల కొరకు నిర్మిస్తున్న ఎరువుల పరీక్షల ప్రయోగశాల భవన నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయని పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## హనుమకొండ కలెక్టరేట్ ముందు డ్రైవర్స్ ధర్నా



తరంగాలు: వరంగల్ టౌన్ / క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ సేవ టాక్సీ అల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం 2019 సవరించాలని డిమాండ్ చేశారు అర్హులైన డ్రైవర్లకు కార్పొరేషన్ ద్వారా వాహనాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవ టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు వేల్పుల రవీందర్, అధ్యక్షులు సిరిగిరి రవీందర్, ఉపాధ్యక్షులు ధోనికెల ప్రవీణ్ గౌడ్, ముఖ్య సలహాదారుడు నరసింహా చారి, టి ఆర్ సి పి టి యు వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాదిగ మహా ధర్నాను విజయవంతం చేయండి

-ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధళిత రత్న కేధాసి మోహన్



తరంగాలు ప్రతినిధి/వరంగల్: ఎమ్మార్పీఎస్ వరంగల్ తూర్పు నియోజక వర్గ ఇంచార్జ్ అధ్వర్యంలో కాశిబుగ్గ జంక్షన్ వద్ద ఆగస్టు 9వ తేదీన ఢిల్లీలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో భాగంగా చలో ఢిల్లీ కలపత్రలను విడుదల చేసారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఇంచార్జి నమిండ్ల క్లైమెంట్ , కేధాసి మోహన్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు ఢిల్లీలో జరిగే మహా ధర్నాకు వేళాధిగా తరాలిరావాలన్నారు. అదేవిధంగా మాదిగ మేధావులు, విద్యావంతులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని అని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ చేస్థామంటూ కమిటీ పేరు తో మోసము చేస్తున్న బీజేపీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమలయ్యేలా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ తూర్పు ఇంచార్జి వక్కల కుమార్, జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి, ఉపాధ్యాక్షులు చింత జోసోబ్ ,జిల్లా యువసేన అధ్యక్షులు కేదసి ప్రేమ్ కుమార్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు ఉప్పలయ్య, మండల అధ్యక్షులు బరిగల యాకూబ్, జిల్లా నాయకులు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# కేంద్ర బడ్జెట్ కాదు..! బీహార్-ఆంధ్ర బడ్జెట్.

-తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టిన బిజెపి ప్రభుత్వం

-తెలంగాణలో 8 ఎంపీలు గెలిపించినందుకు బడ్జెట్ లో కేటాయించింది గుండు సున్నా.

- బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బీజేపీ కూటీల నీతికి నిధర్శనం

-స్థానిక ఎన్నికల్లో బిజెపిని బొంద పెట్టడం ఖాయం

-ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** కేంద్ర బడ్జెట్ కాదు.. బీహార్-ఆంధ్ర బడ్జెట్ లా వుందని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం జంగా రాఘవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ప్యాక్టరీ, బయ్యారం స్టీల్ ప్యాక్టరీ ఊసే లేకపోవడం అన్యాయ మన్నారు. బడ్జెట్ లొ తెలంగాణ ప్రజలకు తెడ్డు చూపిన మోడీ ప్రభుత్వం తెలంగాణ లో 8 ఎంపీలు గెలిపించినందుకు బడ్జెట్లో నిధులేమైన కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజల నోట్లో మోడీ ప్రభుత్వం మట్టి కొట్టిందని మండిపడ్డారు. తెలంగాణకు ఎంతో దక్కుతుందని ఆశిస్తే గుండు సున్నా దక్కిందని ఎద్దవా చేసారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బీజేపీ కూటీల నీతికి నిధర్శన మన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేయడం చూస్తుంటే కూర్చి బచావో బడ్జెట్ లాజ అర్ధమౌతోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పై ఈ బడ్జెట్ లో కూడా అతిగతి లేదన్నారు. ములుగు గిరిజన యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేకపోడం పై ఈ ప్రాంత బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు తెలంగాణ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకునివస్తారని ప్రశ్నించార సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూధా, ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలలో తెలంగాణ కు వివక్ష చూపి అన్యాయం చేశారన్నారు. బీజేపీ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో బడ్జెట్ అన్యాయం చేసిన బీజేపీ ని బొంద పెట్టడం ఖాయమన్నారు.

## మహాత్మ గాంధి యూనివర్సిటీ విజేతగా భువనగిరి జాగృతి కళాశాల

-విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొజ్జసూర్యనారాయణరెడ్డి









**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** మహత్మ గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ 2,4,6 సెమిస్టర్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా జాగృతి కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యధిక అత్యుత్తమ ఫలితాలు సాధించి మహాత్మా గాంధీ యూనివర్సిటీ, విజేతగా నిలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున తమ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతిసారి ప్రకటించే ఫలితాల్లో తమ రికార్డులను తానే అధిగమిస్తూ ఫలితాలు సునామిని సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందించారు. ప్రతి సంవత్సరం యూనివర్సిటీ ప్రకటించి గోల్డ్ మెడల్ సాధనలో ముందు వరుసలో ఉండేలా ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మనిపాల్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నవీన్ మరియు అధ్యాపకులు బాలేశ్వర్ ఎల్లంరెడ్డి వేణు రెడ్డి బసవరాజు శ్రీజ ఉపేందర్ రెడ్డి వెంకటేష్ వెంకటరమణ శైలేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్ధ్య నిర్వహణ తీరు మెరుగు పడాలి

-నగర మేయర్ గుండు సుధారాణి..

-కమిషనర్ తో కలిసి పారిశుధ్య పని తీరు పై శానిటరీ అధికారులతో సమీక్ష



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు** పారిశుధ్య నిర్వహణ తీరు మెరుగుపడాలని గుండు సుధారాణి సానిటేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సానిటరీ అధికారుల తో పారిశుద్ధ నిర్వహణ తీరుపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పాల్గొని సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో సానిటరీ సూపర్వైజర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు విధిగా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తులను ఎప్పటికప్పుడు పెండింగులో ఉండకుండా వెంటనే చేపట్టాలని అన్నారు. శానిటేషన్ తక్షణ అవసరాల నిమిత్తం ట్రాక్టర్లను అద్దె ప్రాతిపదికన తాత్కాలికం గా తీసుకొని పారిశుధ్య నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కొత్త ట్రాక్టర్ ల కొనుగోలుకు వెంటనే టెండర్ లు పిలవాలని ఆదేశించారు. శానిటరీ అంశాలకు చెందిన వివిధ వాహనాల డ్రైవర్లు వివిధ కేటగిరి లకు చెందిన సిబ్బంది తో వాట్స్ అప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమన్వయం తో శానిటేషన్ నిర్వహణ పక్కాగా జరిగేలా చూడాలని మేయర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా. రాజేష్ ఈఈ సంజయ్ కుమార్ సూపర్వైజర్లు సాంబయ్య భాస్కర్ నరేందర్ తో పాటు ఐటీ మేనేజర్ రమేష్ సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి** రామవరం లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపి బ్లాక్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిన్నపిల్లల ఓపీ, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్‌లను తని ఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించిన కలె క్టర్ ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతు న్నాయో అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో కావలసిన సదుపాయాలు మరియు చేపట్టాల్సిన పనుల కు సంబంధించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డాక్టర్ సరళ, డాక్టర్ వీరబాబు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**తరంగాలు/హైదారాబాద్:** ఈ నెల 25న డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ నల్ల పోచమ్మ దేవాలయ కమిటి మంగళవారం సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ మేరకు ఆలయ కమిటి ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జయహరి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఉమా నాగలక్ష్మి, కోశాధికారి జైరాం సింగ్, పబ్లిసిటి సెక్రటరీ యోగి తదితరులు మంత్రిని కలిసి ఆహ్వానించారు. నూతన సచివాలయం ప్రారంభించిన తర్వాత చేపట్టనున్న తొలి బోనాల ఉత్సవాలు కావడంతో బోనాల నిర్వహణ నిమిత్తం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరో రెండు లక్షల రూపాయలను అదనంగా పెంచి 7 లక్షల రూపాయలను విడుదల చేసినందుకుగాను మంత్రి సురేఖ కు ఆలయ కమిటి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## కుడా వెంచర్ల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి





-కుడా వైస్ చైర్మన్/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

-యుని సిటీ మా సిటీ అభివృద్ధి పనుల పరిశీలన

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు** కుడా వెంచర్ల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కుడా ఆధ్వర్యంలో హసన్ పర్తి మండలంలో ఏర్పాటుచేసిన మా సిటీ తోపాటు ఉనికిచెర్లలో ఏర్పాటుచేసిన యుని సిటీ వెంచర్లలో వైస్ చైర్మన్.క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా వైస్ ఛైర్మెన్ మాట్లాడుతూ వెంచర్లలో ప్లాట్ల కేటాయింపులు పూర్తి చేసిన దరిమిలా అందులో ప్రజలకు కనీస మౌలిక వసతులకు కల్పించాల్సి ఉందని ప్రధానంగా మా సిటీ యందు అజామ్ జాహి మిల్లు కార్మికులు 330 మందికి ప్లాట్లు కేటాయించడం జరిగిందని, ముందుగా అట్టి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని వైస్ చైర్మన్ అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:** శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏ.ఐ.టి.యూ.సి ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏ.ఐ.టీ.యూ.సి ఉప ప్రధాన కార్యదర్శి ,జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నరసింహ,కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. మంగళవారం యూనియన్ ఎన్ హెచ్ ఎం ప్రతినిధులతో చర్చ కార్యక్రమం ఫోన్లో నిర్వహించడం జరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్హెచ్ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకై ఒక్కరోజు ధర్నా ఇంద్ర పార్క్ హైదరాబాద్లో ప్రతి జిల్లా నుంచి ప్రతి క్యాడర్ పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

# మంత్రి పొంగులేటి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి పెద్దపీట వేయాలి

**-ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**



తరంగాలు ప్రతినిధి/వరంగల్: ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి పెద్దపీట వేసి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఒక ప్రకటన ద్వారా ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ రోజు నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు యూనివర్సిటీలు,గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లు,మోడల్ స్కూల్లలో అనేక సమస్యలతో వెనుకబడి ఉన్నాయని వీటికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణను మోడీ సర్కార్ మోసం చేసింది

**-దండ నరేష్ యువజన కాంగ్రెస్ నాయకులు**



తరంగాలు /సంగెం గత పదేళ్ళ నుండి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతూనే వుంది..బడ్జెట్లో తెలంగాణ వూసే లేదు...ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే కేంద్రం ఇంత అన్యాయం చేస్తుందా...ఇంత దారుణమా..బీజేపీ ఎంపీలు, ఎంఎల్ఏ లు ప్రజలకు సమాధానం చెప్పాకే రాష్ట్రంలో తిరగాలి....ఇగ డిల్లిని ఎలుతా అన్న పెద్ద దొర కెసిఆర్ అయితే కనీసం అసెంబ్లీకి కూడా రావడం లేదు...బిడ్డ బెయిల్ కొరకు ఆత్మ వంచన చేసుకుని బీజేపీ పంచన చేరిందు సిగ్గుండాలి...ఇంకా మేము ఉద్యమ నాయకులం అని చెప్పుకు తిరిగే తెలంగాణ ద్రోహులు. యువజన కాంగ్రెస్ నాయకులు దండ నరేష్ మండిపడ్డారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి: తాళం వేసివున్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డాడు.లక్ష రూపాయల నగదు,4 తులాల బంగారు ఆభరణాలు, 10తులాల వెండి అపహరించారు.ఈ ఘటన మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో చోటుచేసుకుంది.మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన చేపూరి రవీంద్ర సోమవారం మధ్యాహ్నం తన కూతుర్ని హైదరాబాదులోని కాలేజీలో దింపడానికి వెళ్ళాడు. అతని భార్య చేపూరి అశ్విని, కుమారుడు మణికంఠ తమ ఇంటితోపాటు రైస్ మిల్లుకు తాళం వేసి మిర్యాలగూడలో ఉన్న వారి మణికంఠ ఫ్యామిలీ దాబాకు వెళ్లి తిరిగి రాత్రి గం.10-30 నిమిషాలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఆందోళనతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న సామానంత చిందరవందరగా బయటపడి వుంది.లాకర్లో పెట్టిన లక్ష రూపాయల నగదు,4 తులాల బంగారు ఆభరణాలు, 10తులాల వెండి కనిపించలేదు.చోరీ జరిగిందని భావించి మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలి

**-ఇమ్రాన్ బాబా**



కల్వకుర్తి తరంగాలు అర్హులైన రైతులందరూ రైతు భీమా కోసం నమోదు చేయించుకోవాలి అని కల్వకుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు మొహ్మద్ ఇమ్రాన్ బాబా ఒక ప్రకటనలో రైతులను కోరారు. అర్హులైన రైతులు ఆగస్ట్ 5 లోపు వారి యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,నామిని పేరు,నామిని ఆధార్ కార్డు ను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి గ్రామంలోని రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేయించుకోవాలి ఆయన తెలిపారు.

**-వంద పడకల ఆసుపత్రి కి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి**

**-అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**




తరంగాలు /తిరుమలాయపాలెం / తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ని తిరుమలాయపాలెం లోనే కొనసాగించి పనులు ప్రారంభించాలని కోరుతూ మంగళవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 35 పడకల ఆసుపత్రి ముందు రిలే నిరాహార దీక్షలు లను మహిళా సంఘం ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ ప్రారంభించారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టులో మంజూరైన వంద పడకల హాస్పిటల్ ను తిరుమలాయపాలెం లోనే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని కోరుతూ సిపిఎం ప్రజాపంద మాస్ లైన్ కాంగ్రెస్ పార్టీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిరాహార దీక్షను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ అఖిలపక్షాల పోరాట ఫలితంగా మంజూరైన వంద పడకల హాస్పటలను కూసుమంచి తీసపోవాలని ఆలోచన చేయటాన్ని నిరసిస్తూ వంద పడకల హాస్పటల్ పనులు ప్రారంభించాలని కూసుమంచి తీసుకుపోయే ఆలోచనను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డాక్టర్ల కౌన్సిలింగ్ తిరుమలయపాలెం హాస్పిటల్ ఆన్లైన్లో ఆగుపడకపోవడం వల్ల ఇక్కడ డాక్టర్లు అందరూ కూడా వేరే ప్రదేశాలకు వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి డాక్టర్లందరూ ఇక్కడే ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క దీక్షలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు ఈ యొక్క దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని ప్రసంగించారు శివరామకృష్ణ మాట్లాడుతూ 100 పడకల హాస్పటల్ ఇక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి కి చెప్పి తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి సహకరిస్తానని ఆయన అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికైనా వంద పడకల ఆసుపత్రి తరలించే ఆలోచన విరమించుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమం నిర్విస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గొర్ల పంపిణీ పై అసెంబ్లీలో చర్చించాలి

**-ఐనవోలు మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట: గొర్ల కాపరుల సమస్యలు,గొర్ల పంపిణీ పై అసెంబ్లీలో చర్చించి పంపిణీ ప్రారంభించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఐనవోలు మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న రాజు మాట్లాడుతూ 2017 జూన్ 20వ తేదీన గత ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో రెండో విడతలో 22 13 డిడిలు కట్టారు. 1134 మందికి పంపించేశారు. మిగతా 1079 మందికి పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటి వరకు సుమారు 4లక్షల మంది గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ జరిగింది.ఇంకా 3,37,816 మందికి గొల్ల కురుమలకు గొర్రెలు రావాల్సి ఉంది. మొత్తం స్కీం మీద సమగ్ర విచారణ చేపట్టాలని ,బాధ్యులైన వారందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 వేల మంది ఒక్కొక్కరు 43,750 రూపాయల చొప్పున డి.డి.లు తీసి రెండేండ్లుగా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో 3 నెలల్లో అందరికీ గొర్రెలిస్తామని వాగ్దానం చేసింది. కానీ ఇప్పటికీ అతీగతీ లేదన్నారు.గతంలో వలె అవినీతి అక్రమాలకు తావులేకుండా యూనిట్ మొత్తం నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలన్నారు.డి.డి.లు వాపస్ తీసుకోమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు వెంటనే వాపస్ ప్రక్రియ నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రైతు పథకాలపై అవగాహన

**-సత్తుపల్లి రూరల్ ఏడిఏ: నరసింహారావు**



తరంగాలు /పెనుబల్లి/ పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి రైతు వేదిక వద్ద పెనుబల్లి మండలం ఎఈఓ లకు సత్తుపల్లి రూరల్ ఏడిఏ నరసింహారావు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రైతు బీమా, పంట నమోదు, రుణమాఫీ పథకాలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏఈఓ లకు సూచనలు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన లేదా అనారోగ్యంతో మృతి చెందిన 59 సంవత్సరాల లోపు రైతులు రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏడాది జూన్ 28 లోపు కొత్త పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు సాధారణ లేదా ప్రమాదవశాస్తూ మరణిస్తే 5 లక్షల రూపాయలు భీమా కింద రైతు కుటుంబ నామిని సభ్యులకు వస్తాయని తెలిపారు. ఎవరైనా నామిని పేరును మార్చుకో తలిచినవారు తమ ఆధార్ కార్డ్ పాస్బుక్ నామ ని ఆధార్ కార్డు జిరాక్స్ లను ఆగస్టు 2వ తారీకు లోపు వారి గ్రామ పరిధిలోని ఏఈలకు సమర్పించి ఆన్లైన్ చేయించుకో వాలని తెలిపారు.

## మ్యానువల్ పహాణి రైతులకు రుణమాఫీ చేయాలి

**-కరేపల్లి సోసైటీ పాలకవర్గ తీర్మానం**



తరంగాలు /కారేపల్లి పట్టాపాసు బుక్ తో సంబంధం లేకుండా మ్యానువల్ పహాణి, ఈ సేవా పహాణీలపై రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ 2024 పథకం వర్తింప చేయాలని కారేపల్లి సహకార సంఘం పాలక వర్గం తీర్మానం చేసింది.మంగళవారం సోసైటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘంలో రుణాలు పొందిన రైతులు 3790 మందికి రూ. 19.27 కోట్లకు రుణమాఫీ కోసం ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. వీరిలోరూ.లక్ష లోపు రుణాలు ఉండి, భూమి పట్టా పాస్ బుక్ ఉన్న 668 మంది రైతు కుటుంబాలకు రూ. 2.06 కోట్లు మాఫీ జరిగిందని వాటిని వారి రుణా ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. భూమి పట్టా పాస్ బుక్ లేక పోవటంతో కారేపల్లి సోసైటీలో రూ.లక్ష లోపుఉన్న రైతులు 870 మందికి 1.90 కోట్లు రుణమాఫీ ఆగిపోయిందన్నారు. వీరికి రుణమాఫీ చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ద్వారా ప్రభుత్వానికి నివేధించటం జరిగిందన్నారు.సింగరేణి మండలంలో గిరిజనేతర పేదలు తరతరాలుగా భూమి సాగు చేస్తూ నివసిస్తున్నారన్నారు. గిరిజనేతర మరియు గిరిజన పేద రైతులకు సరైన చైతన్యం లేక పోవటం, ధరణి సాంకేతిక సమస్యలతో 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ చేపట్టిన భూముల అన్లైన్ నమోదు పక్రియలో వీరి సాగు భూములు ధరణిలో నమోదు కాలేదని తెలిపారు. అప్పటి ప్రభుత్వం స్వీకరించిన సాధాబైనామా దరఖాస్తుల స్వీకరణలో సైతం పట్టాకాని రైతులు దరఖాస్తులు చేసి ఉన్నారన్నారు. వీరికి రుణమాఫీలో న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, రోషయ్య, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోనే మన జిల్లాను మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలి





### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎమ్ లు, పరిశ్రమల శాఖ అధికారులు మరియు బ్యాంక్ అధికారులు లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాను రాష్ట్రంలోనే మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలి అని తెలిపారు.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. మన జిల్లాలో అటవీ సంపద పుష్కలంగా ఉన్నదని దానిని సరైన విధంగా ఉపయోగించుకొని మహిళలు అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన కూరగాయల పెంపకం మరియు అమ్మకం, బెకరీ, బ్యూటీపార్లర్, కర్రీ పాయింట్, కొబ్బరినూనె తయారీ కేంద్రాలు , హెూటల్స్ మరియు కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కూరగాయల పెంపకం మరియు వాటిని అమ్మకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. అలానే మన జిల్లాలో దొరికే ఇప్ప పువ్వు ఎన్నో పోషక విలువలకు తో కూడుకున్నదని బ్రెడ్ మరియు బిస్కెట్స్ తయారు చేయడం ద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం మరియు మహిళలు అభివృద్ధి కూడా చెందవచ్చు అని తెలిపారు. మనం నిత్యం ఉపయోగించుకునే వస్తువులు తయారీ లేదా అమ్మకం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. మన జిల్లా బోడ కాకరకాయ సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం మార్కెట్లో బోడ కాకరకాయ పావు కేజీ ?100 ఉందని దానిని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు మనం ఇతర ప్రదేశాలకు ఎగుమతి కూడా చేసే అవకాశం ఉందని దానిని మనం సద్వినియోగపరచుకోవాలని సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, మరియు సెర్ప్ డి పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### -వృత్తి లో కొనసాగుతున్నవారందరికీబేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్




తరంగాలు /సంగెం

జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ నగరంలో కార్యదర్శి బొట్ల స్వామి దాస్ అధ్యక్షతన నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు మాస్ క్యాంపెయిన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్నారన్నారు. వృత్తి ని పరిరక్షణకు జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే మనుగడ సాధించగలుగుతారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ అహర్నిషలు పాటుపడుతూ పోరాటాలు చేపడుతుందన్నారు. నేటి పరిస్థితుల్లో చిన్న పత్రికలు, మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు క్రీయశీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించే కథనాలు, కవరేజీ లను చేయడంలో తమ బాధ్యతను నెరవేర్చుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా సమాజహితం రాజీపడకుండా వృత్తిని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు చిన్న చూపుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి కిందటి ప్రభుత్వం మోసగించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రెస్ అకాడమీ ప్రత్యేక చోరువ కనపర్చాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై పగడ్బంధి చర్యలు చేపట్టాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు వృత్తిలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టుకు బేషరతుగా జారీ చేయాలన్నారు. అక్రిడిటేషన్ జిల్లా స్థాయి కమిటీల సూచనలు తప్పనిసరిగా పరిగణించి ఎంపానల్ లో చేర్చాలన్నారు. ఇండ్ల స్థలాల, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. వరంగల్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జర్నలిస్టులకు వెంటనే అప్పగించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, కార్యదర్శి బొట్ల స్వామి దాస్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెల్లి రాజేందర్, కిరణ్ కుమార్,ఎండీ. సాధిక్ పాషా, డాక్టర్ పాలడుగుల సురేందర్, కన్నాలా రవి, ఎండీ. బషీరుద్దీన్ , ఎండీ.బాబర్ వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు సమావేశంలో పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించండి

### -అనూస్ అకాడమీ హై స్కూల్ డైరెక్టర్ అరుణ వెంగల్ రెడ్డి



వనపర్తి తరంగాలు

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అనూస్ అకాడమీ హై స్కూల్ డైరెక్టర్ అరుణ వెంగల్ రెడ్డి అన్నారు. వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అరుణ వెంగల్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సందర్భంగా అరుణ వెంగల్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ,ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోని చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందిగలమని అన్నారు.స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని,నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని ,ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు.

# గ్రానైట్ క్వారీ లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ సభ

### -సభ లో జాయింట్ కలెక్టర్ పోల్యూషన్ కంట్రోల్ బోర్డు




తరంగాలు /తిరుమలాయపాలెం/

తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో క్వారీ లీజ్ పొందుటకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి, వీరందర్ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వీరు ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఎల్లారెడ్డి సర్వేనెంబర్లు 182, 183, 184, 186,లో గల విస్తీర్ణం 12, 20 ఎకరాలు గత కొన్ని ఏండ్లుగా సుబ్లేడు గ్రామ శివారులో గ్రానైట్ కోరి నిర్వహిస్తున్నారు. లీజు కాలపరిమితి పూర్తి అవ్వడంతో తిరిగి లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం ఏర్పాటు చేసినారు. మాజీ సర్పంచ్ పోలిపొంగు సంజీవయ్య మాట్లాడుతూ మా భూమి సర్వే నెంబర్లు 242 లో 0.20 కుంటల భూమి వారి కోరిలో కలిసిందని, వారు అట్టి భూమిని ఉపయోగించుకోవడానికి వీల్లేదని చెప్పారు. ఈసమావేశంలో తహాశీల్దారు పీవీ రామకృష్ణ, ఎస్సై గిరిధర్రెడ్డి, రైతులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా డా.తాళ్ల జయంత్ గౌడ్

### -నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్



తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:

తెలంగాణ గౌడ సంఘం హనుమ కొండ జిల్లా కార్యదర్శిగా డా. తాళ్ల జయంత్ గౌడ్ ని నియమిస్తూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.డా.మంగళవారం తాళ్ల జయంత్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ లో ఉన్నటువంటి గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి డా. తాళ్ల జయంత్ గౌడ్ ని గుర్తించి తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు.అనంతరం డా. తాళ్ల జయంత్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కుల అభివృద్ధికి,తెలంగాణ గౌడ సంఘం ఆశయాలకు, లక్ష్యాలకు, సంక్షేమం కోసం గౌడులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి కృషి చేస్తానని, నాపై నమ్మకం తో జిల్లా కార్యదర్శి గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మార్క అనిల్ కుమార్ గౌడ్ , హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, బుర్ర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మోడీ 3.0 మొదటి బడ్జెట్

### -నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్



ఆమనగల్లు తరంగాలు

ఆమనగల్లు పేద-మధ్య తరగతి ప్రజలకు పెద్దపీట వేస్తూ మహిళ, రైతు, నిరుద్యోగ యువతకు అండగా,గ్రామీణాభవృద్ధికి మరింత ఊతం అందిస్తూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రవేశ పెట్టింది అని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ అన్నారు.ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించాలని పిఎం - అవాస్ యోజన పథకానికి భారీ ఎత్తున నిధులు కేటాయించినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉంది అని ఆయన అన్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com